ఆంధ్రభూమి

22-4-1962 ఆదివారం

వివిధ వ్యాసావళి

మిత్రధర్మం

రచన: ఎన్. సి. హెచ్ రాఘవాచార్యులు

రంగబాబు తండ్రిచిన్నకొట్లో గుమాస్తా ఉద్యోగంతో జీవితం మొదలుపెట్టి ఒక పెద్ద కార్ఖానాకు మేనేజరుగా చేసి కీర్తి గడించాడు. తండ్రి సంపాదించిన ధనంతో రంగబాబు బంగారుపుటుయ్యాలలో వూగుతున్నాడు ఆస్తి ఉండటం వల్ల సంపాదించే అవసరమేలేదు రంగబాబు తండ్రి పూజా, నిష్ట, నియమాలతో బ్రతికాడు. తోటివాళ్లు ఎవరైనా కష్టసమయంలో సహాయంచేసే కాలం- కాని రంగబాబు తండ్రిపోయిన రోజు నెలలకే మోటారు కొన్నాడు మనుష్యులతో మనుష్యులతో పరిచయం పెంచుకున్నాడు.

రంగబాబుకి ఈ సమయంలో కొడుకు పుట్టాడు పూర్తిగా తల్లిపోలిక చూడ వచ్చినవాళ్ళు అంతా అందమైన పిల్లవాడని రిమార్కు ప్యాసుతీసి వెడుతున్నారు. "గొప్పింటి పిల్లాడు ఎల్లా వుండాలో అల్లాగే ఉన్నాడని" రంగబాబు దగ్గర అయిదురూపాయిలు బహుమతి పుచ్చుకున్నాడు ముసలివౌకరు పుట్టినప్పుడు ఇయ్య పదకొండో రోజున పేరు "అని నామకరణం కూడా అయింది. రంగబాబుకి భార్యాకమలకి ఇంటి ఖర్చు విషయాల్లో ఎప్పుడూ చెల్లుబాటులు జరుగుతూ వుండేవి. కాని ఎప్పుడూ కమలే ఓడిపోతూ వుండేది. అయితే ఈ సారి కొడుకు విషయంలో ఏ ఖర్చు ఎల్లా చెయ్యాలో చెప్పి చెప్పుంచి భర్తచేత కమలే పైచెయ్యి అనిపించుకుంది.

"వేణు" పెరిగి పెద్దవాడఅయ్యాడు. కొడుకు విషయంలో చెమదియ్యకుండా ఖర్చు చేసే అలవాటు రంగబాబుకు పూర్తిగా వచ్చింది. కొడుక్కి చదువు చెప్పటానికి ఇంటి దగ్గర ఒక బి. ఎ. ముసలి మాస్టర్ని ఏర్పరిచారు. కాని ఆయన చెప్పేపద్ధతివల్లనో మరెందువల్లనో ముసలి మేష్టరంటే వేణుకి అపరిమిత భయం. మాస్టర్ని చూడగానే వేణుకి జ్వరం వస్తోంది. రోజూభర్తతో చెప్పి మాస్టర్ని వెంటనే తీయించేసింది కమల. అయితే తల్లిదండ్రులు వచ్చిన మాస్టర్ని ఏరుకునే బాధ్యత కొడుకుమీదే పెట్టారు.

సరిగా ఆవేసమయానికి మాస్టరీ ఉద్యోగంకోసం ఒక వ్యక్తి రావటం సంభవించింది. అతని చిరిగిపోయిన బట్టలు-కళ-శాంతులులేని ముఖం తెగిపోయిన చెప్పులు చూస్తే అతులేని దరిద్రం అనుభవిస్తున్నట్లు అట్టే తెలిసిపోతుంది అతన్ని చూడగానే గేటు దగ్గర నౌకరు అపాడు.— "ఏంకావాలి" అని ప్రశ్నించాడు నౌకరు. "జమీందారు రంగబాబుగార్ని కలుసుకోవాలి. "దొరగారు నిద్రపోతున్నారు ఇప్పుడు వీల్లేదు"అని నౌకరు కసిరాడు ఏంరెయ్యటానికి తోచక అక్కడే తిరుగుతున్నాడు వెళ్ళవయ్యా ఇప్పుడు కాదని చెప్పటంలేదు" అని ఇంకోసారి కసిరాడు నౌకరు అక్కడే కాంపౌండులో ఆడుకుంటున్న వేణు చూచాడు. వెంటనే పరుగెత్తి అవ్యక్తిని లోపలికి తీసుకెళ్లాడు చెయ్యట్టుకుని. నౌకరు ఏమీ అనలేక చూస్తు ఉండిపోయాడు.

తప్పదే జమీందారు మధ్యాహ్నం నిద్రనుంచి లేచి కాఫీ త్రాగి, చుట్ట కాలుస్తూ వరండాలో సోఫాలోకూర్చున్నాడు ఆలోచిస్తున్నారు. వేణు ఆ కొత్త వ్యక్తితో తండ్రిదగ్గరకు వెళ్లాడు జమీందారు ఒకసారి క్రింద నుంచి పైదాకా చూచారు

"ఎవరు నువ్వు?" జమీందారుప్రశ్న

"అబ్బాయిగార్కి చదువుచెప్పటానికి మాస్టెరు కావాలని తెలిసి—"

"నీ పేరు?"

"మల్యారావండి"

"ఏం చదువుకున్నావు?"

"స్కూలు ఫైనలు ప్యాసయ్యానండి"

"అరె! ఇంతేనా?" అన్నాడు ప్రతివిషయం వేణుకు చెప్పాలనుకునే ఆడుకోటానికి సుబ్బారావు దొరికాడు. ఇంట్లో ఇద్దరు చెల్లెళ్ళు ఉన్నప్పటికి వాళ్లు చిన్నవాళ్ళు. ఆటంపల్ల వాళ్ళలో ఆడటం కుదరదు. తను జమీందారుకొడుకు అవటంవల్ల నౌకర్ల పిల్లలతో ఆడటం తండ్రి సహించడు. ఎల్లాగైతేనేం భోజనం నిద్రసమయాల్లో తప్ప తక్కిన అన్ని వేళల్లో మాస్టారుదగ్గరే కాలక్షేపం చేస్తున్నాడు వేణు.

తండ్రి చనిపోయాక తల్లి వంటలు చేసి సుబ్బారావుని స్కూలు పైనలు వరకూ చదివించింది. తల్లిపడేకష్టాలు చూస్తూ, బయట ప్రపంచంతో సంబంధం కూడా లేకుండా చిరిగిపోయిన పుస్తకాలలో మునిగి తేల్తూ చదువుకున్నాడు సుబ్బారావు. ఆ పరిస్థితులలో పెరిగినవాడికి స్నేహితులు లేరనే చెప్పాలి. అటువంటి వాని హృదయంలో వేణు మొదటిసారి పీఠంవేసి కూర్చున్నాడు. అన్ని విషయాల్లోను మానవుల్లో అడుగుపడిపోయిన సుబ్బారావు హృదయంలో ఎంతకరుణ ఎంత స్నేహభావంవుందో పూహించటం ఎవరిచేత కాలేదు. వేణుతో ఆడుకోటం చదువు చెప్పటం - చదువుచెప్పటం - ఒంట్లో బాగా లేనప్పుడు సేవచెయ్యటం మొదలైన వాటి వల్ల సుబ్బారావు ఒకవిషయం పూర్తిగా గ్రహించాడు మానవుడు తన వున్నతి కోసం పాటుబడటమే కాకుండా తోటి మానవుడికి సేవచెయ్యటం కూడా ముఖ్యమైన కర్తవ్యమని వేణుకు మాస్టరుకు వున్న అన్ని సంబంధం మామూలుగా గాక వేరేవిధంగా వుందని ఆ యింట్లో అందరికి అనతికాలంలోనే తెలిసిపోయింది. కాని ఈస్నేహం విడగొట్టటానికి అక్కడ ఎవరికి తగిన శక్తి సామర్థ్యాలు లేవు.

ఇప్పుడు వేణుకి 11 ఏళ్ళు. సుబ్బారావు మాస్టరు ప్రయివేటుగా చదివి బి, ఎ. కు వెడుతున్నాడు. అప్పుడప్పుడు వేణుని తనతోకూడా ఏపార్కుకో తీసుకువెళ్ళి అనేక విషయాలు బోధిస్తుండేవాడే. స్కాటు విక్టర్ హ్యూగో మొదలైన మహాకవుల రచించిన కథలు మాతృభాషలో బోధించేవాడు, ఒక్కొక్కప్పుడు జ్యూలియస్ సీజరు నాటకంలో అంతోని యోని గురించి చెప్పుతూ తనని తానే మరచిపోయేవాడు, వేణులో మానశిక వికాశం తీసుకురావటంకోసం తనశక్తి అంతా ధారపోసేవాడు, తను చదివే పక్కనున్న ముసలి ఓబయ్య. కాని సుబ్బారావు ఏమీ మాట్లాడలేదు. ఆత్రయించటానికి వచ్చిన వాళ్ళను ఏడిపించటం ఓబయ్యకి ఒక సరదా.

"బి. ఏ. ఎమ్. ఏ" ప్యాసయినవాళ్లే చెప్పలేక పోయారు. నువ్వేం చెపుతావయ్యా? నీ వాలకం చూస్తుంటేనే తెలుస్తోంది! అన్నాడు వేళాకోళంగా నౌకరు. కాని సుబ్బారావు అదృష్టం బాగుంది. తక్కువ జీతంతోనే పోతుంది అనే ఉద్దేశ్యంతో జమీందారుగారు ఉద్యోగం ఇచ్చారు వుండటానికి ఒక గది. తినటానికిబోజనం ఏర్పాటుచేసి నెలకు 10 రూ జీతంతో.

కొద్ది రోజుల్లోనే వేణు—సుబ్బారావు ఒకర్ని విడిచి ఒకరు వుండలేనంత స్నేహం అయింది. వేణుకిఇప్పుడు ఆనందంలో తనశక్తి అధికారం, సంతోషం రెట్టింపు అవుతుండేవి.

వేణు సాయంకాలం స్కూలునుంచి రాగానే పుస్తకాలు ఓమూల గిరాటేసి మేష్టారు దగ్గరకు వరుగెత్తేవాడు ఏవిధంగానైనా ఆపుదామని అనేక సార్లు ప్రయత్నంచేసి తల్లి విఫలమైంది ఈ రకమైన ప్రవర్తన ఆమె కేమి నచ్చలేదు. ఒకనాడు సుబ్బారావుని పిచిలి పరదా వెనకాల నుంచిచాలా చీవాట్లు వేసింది.

"ఉదయం సాయంకాలం రెండు గంటలు చదువు చెప్పటానికే నిన్ను నియమించారు, కాని రోజంతా అబ్బాయిని విడిచి వుండటం లేదు నువ్వు ఇది వరకెప్పుడు నన్ను విడిచివుండే వాడు కాదు కాని ఈ మధ్య పిలిచినా దగ్గరకు రావటం లేదు. వేణుకి నీకు ఎంతవరకు సంబంధమో అంతవరకే వుండు ఈ విధంగా గనక ఇకముందు వుంటే వుద్యోగానికే నీళ్లు వదులుకోవలసివిస్తుందని. గట్టిగా బెదిరించింది జమీందారు రంగబాబు భార్య కమల.

ఒకసారి నౌకరు ఓబయ్య జమీందారుతో తనని గురించే చాలా చెప్పాడు. వేణు బాబుని వశం చేసుకొని, మెల్లిగా ఆధికారం కూడా చెలాయించి ఇంట్లో వుండేవన్ని బయటికి జారవేయటానికి సుబ్బారావు మాస్టరు చూస్తున్నాడని చాంతో జమీందారు పుగ్రుడై మాస్టర్ని చెడామడా తిట్టాడు. గొప్ప వాళ్ల ఇళ్లల్లో పిల్లల పాలకోసం ఆవుని ఎల్లా పెట్టుకుంటారో ఆ పిల్లల చదువుకోసం ఒక మాస్టర్ని అల్లాగే పెట్టుకుంటారని అప్పుడే గ్రహించాడు. వేణుతో ఒక స్నేహితుని మాదిరిగా కలిసి మెలిసి వుండటం ఇంట్లో నౌకరు మొదలు జమీందారువరకూ ఎవరికి ఇష్టంలేదు. ఇకమీదట చదువు చెప్పే సంబంధం తప్ప వేరే ఇతర సంబంధం వుండదని ఆమెకు హామి ఇచ్చాడు.

ఆ సాయంత్రం మామూలుగా వచ్చి పాఠంచెప్పి వెళ్ళిపోయాడు. వేణుతో ఎక్కువ ఏమి మాట్లాడలేదు. వేణుని ఆ రోజు పార్కుకు కూడా తీసుకువెళ్ల లేదు. చదువు పోప్పాక తిన్నగా గదికి వెళ్లి పడుకున్నాడు. మర్నాడు ఉదయమే లేచి వేణు మాస్టారు గదికి వెళ్లాడు. కాని అక్కడ మాస్టారు లేరు. మొహం వెళ్లాడేసుకుని ఇల్లు వాకిని తోట అంతా వెతికాడు కాని ఎక్కడా కనబడలేదు. గేటు దగ్గరజవాన్ని అడిగాడు మాస్టారులేరని ఎక్కడికో వెళ్లారని నౌకరు సమాధానం చెప్పాడు. ఆ రోజంతా ముఖంలో కళా కాంతులు లేకుండా తిరిగాడు. వేణు స్కూలుకు కూడా వెళ్లలేదు. తిండి తినలేదు. రాత్రి భోజనం ముందు తల్లి అడిగింది. "అల్లా వున్నావేం" అని కాని ఏం సమాధానం చెప్పలేదు.

"ఏం బాబు ఒంట్లో బాగా లేదా?" వేణు మాట్లాడలేదు. తల్లి ఒళ్లోకి తీసుకుని తల నిమురుతూ బుజ్జగిస్తూ అడిగింది. వేణు ఇక వుండబట్టలేక పోయారు.

"మాస్టారు' అంటూ ఏడుపు మొదలెట్టాడు. "చెప్పు నాయనా చెప్పు మాస్టారు ఏమన్నారు."

రాగం ఇంకా హెచ్చించాడు తను చీవాట్లు వేసినందుకు మాస్టరు ఈ విధంగా పిల్లవాని మీద కసి తీర్చుకున్నాడని అనుకుంది తల్లి. కాని ఇదేమి వేణుకి అర్థం కాలేదు.

ఈ మధ్య జమీందారు రంగబాబు

(మిగతా 4వ పేజీలో)

ప్రపంచ ఆరోగ్య సంస్థ కార్యక్రమం క్రింద భారతీయ నర్సులకు న్యూజిలాండ్‌లో ఉన్నత శిక్షణ నిస్తున్నారు. అటువంటి శిక్షణ పొందుతున్న వారిలో పై నలుగురు (ఎడమనుంచి కుడికి) శ్రీమతి లక్ష్మీకాంత రామకృష్ణ (హైదరాబాదు), మిస్ మేరీ జయలక్ష్మి (మద్రాసు). మిస్ తంకమ్మ జార్జి (ఢిల్లీ), మిస్ కుశల్‌వతి లాల్ (పంజాబ్).

భరత భూమిని ధన్యం చేసిన వీరమహిళ ఝాన్సీ లక్ష్మీబాయి

రచన: శ్రీమతి అవ్వారు సుభద్రమ్మ

కాలం నీటి ప్రవాహంలా వరవడులతో నురగలు గ్రుక్కుతూ పొంగి ప్రవహిస్తూ ఉంటుంది అటువంటి ప్రవాహంలో ఎన్నో పుణ్యక్షేత్రాలు, తీర్థస్థానాలు దాటుతూ ప్రవహిస్తూ ఉంటుంది. ఏ కొండల నట్టడుగునో పుట్టి సెలయేరుగా ప్రవహిస్తూ చివరకు పెద్ద నదులుగా తయారయి అనేకములైన చిలికలతో సముద్రములో కలిసిపోతూ ఉంటుంది. అదేవిధంగా కాలంకూడాను ప్రపంచంలో ఎందరెందరో కోటాను కోట్లు పుట్టి మరణిస్తూ ఉంటారు, అందులో ఏకొందరో ప్రపంచానికి శాశ్వతంగా ఉండిపోయే ఘనకార్యాలు చేసిపోతారు. ఇటువంటి మహత్తరమైన కార్యాన్ని సాధించే అందుకు మానవాతీతమైన కృషి వాళ్ళకు సహజంగా అబ్బుతుంది. అటువంటి మహావ్యక్తులలోని విచ్ఛిన్న ప్రవృత్తులకు సంఘటిత పరచి వ్యక్తిత్వములో సమన్వయం కలిగించడం మానవాతీతమైనవిషయము సువిశాలమైన ప్రపంచంలో స్వార్థ చింతలు మరచిపోయి, స్వలాభాలు విశ్వరించి, సంఘసేవలో నిమగ్నులై జీవితాలను చరితార్థం చేసుకున్న మహాపురుషులు కోటికి ఒకరు.

అటువంటి వారిలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి పేరు గాంచినది, 1857 వ సంవత్సరంలో ప్రథమ స్వాతంత్ర్య సమర రంగంలో వీరాంగనగా నిలిచి హృదయాన్ని ఆంగ్లేయుల తుపాకి గుండ్లకు అప్పగించి ధైర్యముతో నిలబడి స్వాతంత్ర్యము మానవుని జన్మహక్కు అని వెనోళ్ళచాటి. ఉత్తమ ఆదర్శ వరుసలాగా నిలబడ గలిగిన ప్రప్రథమ వీరాంగన, ఈమె సామాన్య కుటుంబంలో జన్మించి మొగ్గవిడిచిన యవ్వనారంభంలో అమృతాన్ని పూర్తిగా ఆస్వాదించకుండ, రాజ్యాధికారాన్ని చేబట్టి ఆంగ్లేయుల నిరంకుశత్వాన్ని, అధికార తృష్ణను అణగత్రొక్కడానికి— స్వరాజ్యాన్ని సంపాదించడానికి ఆహోరాత్రులు అష్టకష్టాలు పాలైన ఆదర్శవరుసలాగా.

పూనాలో పీష్వాల యొక్క పరిపాలనలో ఒక సామాన్య సేనా నాయకుడుగా బలవంత్‌తాంబె ఉద్యోగము చేయుచున్నాడు ఈ తని యొక్క ఏకైక పుత్రిక "మన్నూబాయి" ఈమెయె ఝాన్సీ లక్ష్మీబాయి అని వివాహము అయినపిదప నామకరణము చేసిరి. మన్నూబాయి 16 వ తేది, నవంబరు, నెల 1835 వ సంవత్సరంలో జన్మించినది. నాలుగు సంవత్సరాల ప్రాయము నందే ఆమెతల్లి భాగీరథిబాయి స్వర్గస్తురాలయినది. ఈ బాలిక యొక్క పోషణ చిన్నప్పటి నుండీ తండ్రియే భరించవలసివచ్చినది. ఈమె బాల్యములో అతి రూపవతియగుటచే అందరూ "ఛబీలీ" అని పిలుచుచుండెవారు.

మనూబాయి బాల్యము నుండి సమస్త విద్యలతోను కళా నైపుణ్యము కలిగియుండెను, బిట్టూరు నందుగల పీష్వా మహారాజు దత్తపుత్రులు రావు సాహెబ్, నానాసాహెబ్‌లతో చెలిమి కేయుచు వారితో ఆటలతోను-పాటలతోను పాలొని అతి చాకచక్యము చూపుచుండెడిది కాల క్రమణంలో రోజులు దొర్లిపోతుఉంటాయి.

ఈ క్రమణంలో నిరంతర సమస్యలను దాటివేస్తూ శీఘ్ర గమనానికి చేరడమే జీవితంలో ఒక మహత్తరమైన ప్రణాళిక నులయా నిలంతో కలసి సుగంధ పరిమళాలు దేహ వ్యాప్తమై హృదయాన్ని ఆనంద వీచికల నోలలాడించెది-బాల్యంలోనే. బాల్య దశలోనే, హృదయాలలో దాగియున్న శక్తులు పైకి పులికి వ్యక్తి మనో ధైర్యాన్ని అచంచల విశ్వాసాన్ని, పరాక్రమాన్ని ప్రసాదిస్తాయి. ఒకనాటి పసిడితునకలు ఆమె జీవితములో మార్గజ్యోతిగా పరిణమిస్తాయని ఎవరు చెప్పగలరు?

ఒకనాడు బాజీరావు దత్తపుత్రులు ఏనుగుపైఎక్కి స్వారీచేయుచు ముందుకు పోవుచున్నారు. అటువంటి సమయములో తన్నుకూడా ఏనుగుపైఎక్కించి కోమని ప్రాధేయ పడుతుంది. కాని ఏనుగు ముందుకు సాగిపోతుంది. ప్రక్కన ఉన్న తాతయ్య ఆమెను వెనక్కులాగి. నిరుత్సాహంతో నిస్పృహ చెందుతూ మిన్నకుంటాడు. అప్పుడు మన్నూబాయి కోపావేశముతో మృదు మధురమైన పసిడి తునకలతో "తాతయ్యా, నా జీవితంలో ఒక ఎనుగేమిటి. ఇటువంటివి వంద ఏనుగులు ఎక్కితా అని అంటుంది" ఈ బాలికయొక్క మనోనిశ్చయానికి. దృఢ సంకల్పానికి నివ్వెరపోతూ ఆ చిన్నదాన్ని ముద్దాడుతూ ఆమెను ఆశీర్వదిస్తాడు.

ఒక దినము ఝాన్సీ దర్బారు నుండి తాంత్యా దీక్షితుడను ఒక గొప్ప జ్యోతిష శాస్త్రవేత్త బిట్టూరుకు వేంచేసినాడు. మవురల్ వంకు మన్నూబాయి వివాహ విషయమై ఈ జ్యోతిష శాస్త్ర వేత్తతో సంప్రదించాడు. ఈ జ్యోతిష శాస్త్రవేత్త మన్నూబాయి అదృష్ట లేఖలకు ఆశ్చర్య భీకితుడైనాడు, ఆమె రామన్న భారతదేశ చరిత్రలో ఉత్తమోత్తమమైన స్థానాన్ని అలంకరించ కలదని గ్రహించుకున్నాడు ఈ విషయం ఎవరికీ తెలియ బుచ్చలేదు. వెంటనే ఝాన్సీ రాజ్యమునకు వెడలి మహారాజు గంగాధర రావుతో ఈమె భావి జీవిత విశేషాలను గూర్చి కన్నులకు కట్టినట్లుగా విపుల వరుసగా ఆమెను తన సహధర్మ చారిణిగా చేసుకోనవలెనని కోరినాడు. ఈ జ్యోతిష శాస్త్రవేత్త చెప్పిన విషయాలయందు గంగాధరరావుకు దృఢ నమ్మకము గలదు. నుదుట వ్రాయనిదే, నోట పలకదుకదా! ఝాన్సీ మహారాజు గంగాధరరావుతో 1842వ సంవత్సరమున మన్నూబాయి వివాహము అతి వైభవముగా జరిగింది. అత్తవారి ఇంటికి రావడంతోడనే మన్నూబాయి పేరు "లక్ష్మీబాయి" అని మార్చబడింది. మూరవుపంతులుకూడా ఝాన్సీ దర్బారులో నెలకు 300రూపాయల జీతముపై సేనావతి పదవి నొసగబడినది.

ఝాన్సీ రాజ్యము మధ్యప్రదేశ్‌లో బుందెల్ ఖండ్ అనే ప్రాంతములోనిది. ఆంగ్లేయుల అధికార తృష్ణ అలనాటి నుండి భారతదేశము యావత్తూ వ్యాపించి యున్నది. వీరు ఎంతసేపు రాజ్యాలను, ఆస్తానాలను కైవసం చేసుకునే నిమిత్తం ఇరుగు పొరుగు రాజులకు, ఆస్తానాధి పతులకు అతఃకలహాలు రేపెట్టడం - ప్రధాన లక్ష్యంగా భావించారు. ఆంగ్లేయుల రాజ్య విస్తరణకు వారి పరిపాలనా వ్యవస్థను ఇచ్చట బాహాటంగా నిర్మించుటకు, వారి మతము-సంస్కృతి ఇచట వ్యాప్తి చెందించుటకు-వ్యాపారమునే కేవలముగా ఆధారము చేసుకుని జరిపించుచున్న వీరి నిత్య కార్యక్రమాలు. అంతేకాదు. చరిత్రలో, న్యాయశాస్త్రములో పరిపాలనా అనుభవములో సంస్కృతంలో తలనెరిసిన అనుభవజ్ఞులను కిన్నపరచి రాజ్యాధికారాన్ని చేబట్టడము మరియొకతంతు ఈ విధంగా భారతదేశములో ఆంగ్లేయుల అధికార తృష్ణ విపరీతంగా పెరుగుతూ ఉంది. గంగాధరరావు సింహాసనాధీసుడు కాకముందే ఆంగ్లేయులు ఝాన్సీరాజ్యములో కూడ అనేకములైన విధులను ఏర్పరచి రాజ్యాన్ని పాలించుటకు అనుమతినిచ్చారు. అయితే గంగాధరరావుకు సంపూర్ణాధికారము నొసంగలేదు. సర్వాధికారములు వారి గుప్పెటనుంచుకుని నామ మాత్రముగా రాజ్యాధినేష్టను చేసినారు ఏవిధంగా అయితేనేం! గంగాధరరావు పరిపాలనా వ్యవస్థను సమర్థవంతముగా నిర్వహించగల పరిపాలనా దృష్టిఅని ప్రముఖ స్థానాన్ని అలంకరించుచునిగాడు. ఆంగ్లేయులను అణగత్రొక్కడం లాంటి ఒక మహత్తరమైన కార్యాన్ని సాధించే నిమిత్తం దేశభక్తుల సమిష్టి కృషి కావాలి. లక్ష్మీబాయి గంగాధరరావు ఏవిధంగా మహోన్నతమైన ప్రేమ, వాత్సల్యంతో చూచుచున్నాడో ఆ విధంగానే గంగాధరరావుకు ప్రజలకు అన్యోన్యమైన సంబంధ సంపర్కాలు మేళవించగలిగాయి. ఈ సంతోషానికి తోడు లక్ష్మీబాయికి పుత్రసంతానం కలిగింది, గంగాధరరావు అమితమైన సంతోషముమునిగి ఆనందపరవశుడయ్యెను. కాని ఆ సంతోషానికి విషాదం కూడా సంభవించింది. పట్టుమని మూడు నెలలు నిండక మునుపే ఆ పసిబాలను మృత్యుదేవత వరించింది. ఝాన్సీరాజ్యమంతే నల్ల మేఘాలు ఆవరించాయి. కన్నీటి బిందువులతో రాజ్యమంతా కుంభ వర్షం కురిసింది.

నానాటికి పుత్ర వియోగం వల్ల విషాదం — విచారం వృద్ధి చేయుచున్నాయి. దత్తత చేసుకొనవలెనని ఉద్దేశ్యము కలిగినది. దగ్గర సంబంధములో గంగాధరరావు అనే ఒక పసిబాలుని దరికిచేర్చి రాజలాంఛనాలతో దత్తత స్వీకారం జరపబడింది. ఈ బాలుని నామధేయము మాత్రము దామోధరరావు అని చేయబడింది. ఈ దత్తత స్వీకారమునకు కూడ ఆంగ్లేయుల అనుమతి పొందవలసివచ్చింది. కాని మహారాజు ఆరోగ్యము నానాటికీ క్షీణిస్తూంది. మనోవ్యధ నానాటికి వృద్ధి చెందుతూఉంది,ఎట్టకేలకు ఆకాశం మండి ఒకమహోజ్వలమైన నక్షత్రంరాలిపోయింది. 1858 వ సంవత్సరము, నవంబరు నెల 21 వ తేదిన గంగాధరరావు స్వర్గస్తుడయ్యెను. భర్త మరణముతో ఆమె కుడిచెయ్యి విరిగిపోయినట్లయ్యెను.

ఒకవైపు పుత్రవియోగము—మరొకవైపు భర్తవియోగము అన్ని విధాలా ఆమెను కష్టాలు ఆవరించాయి. అయితేనేం! కష్టాలను చిరునవ్వులతో ఎదుర్కొంటూ ముందు తరాలవారికి ఆదర్శవరుసలుగా ఉండే నిగ్రహశక్తి నూటికి కోటికి ఒకరికి మాత్రమే సృష్టిలో ప్రతి విషయంలోని చైతన్యాన్ని చూడలేని వారు జీవిత సారస్వాన్ని ఆస్వాదించలేకపోతారు, సంతోషం సామాన్యంగా అన్ని విధాలా పొంగి పొరులుతూ ఉంటుంది. కాని దాన్ని నిరాఘాటంగా ప్రవహింపచేసి ఆసంతోషాన్ని కష్టాలు వచ్చినప్పుడు అదేవిధంగా భావించగలిగారు, అప్పుడే జీవితం చక్కటి స్తాయిని అందుకుంటుంది. ఎల్లప్పుడు విచారంతో విచారిస్తుఉంటే సమస్యలు గట్టు కెక్కవు.

మహారాజు గంగాధరరావు స్వర్గస్తుడైన తరువాత ఝాన్సీ రాజ్యములనేక విధాలుగా పరిశ్రమ చెందింది. స్వర్గీయ గంగాధరరావు దామోదర రావును దత్తత చేసుకోవడం గురించి ఆంగ్లేయుల తిరస్కరించారు. ఝాన్సీ రాజ్యము బ్రిటిష్ రాజ్యంలో కలిపి వేయబడి మహారాణి లక్ష్మీబాయికి నెలకు 5000 రూపాయల భత్యము ఆమె జీవితాంతరము వరకు ఇచ్చుటకు నిర్ణయించిరి. ఆమె రాజమహాలు విడచి పట్టణములో ఒక మహల్లో ఉండవలసి వచ్చింది. రాజ్యాక్రాంతము గురించి ఆమెలండన్ నగరమునకు కొంతమంది మేధావులను పంపి అప్పీలు చేసుకున్నది కాని అది కూడా ఈ క్రూర శక్తుల ముందు రాణించలేక పోయింది. మొట్ట మొద

(మిగతా 8వ పేజీలో)



హిందుస్థాన్ విమానాల కర్మాగారంలో ఒక దృశ్యం.

హీరోయిన్ ఆత్మకథ

రచన: అమర్‌జీ

చలన చిత్రాల్లో నేను ప్రస్తుతం ఓ పెద్ద హీరోయిన్‌లా చలామని అవుతున్నాను. నా పేరు ఆంధ్రప్రాంతపు నలుమూలలా వ్యాపించి పోయినట్లు గ్రహించుకొని చాలా గర్విస్తూనే ఉంటాను.

నేను కళా ప్రపంచంలో యింత తేజోవంతంగా ప్రకాశిస్తున్నాను నన్ను పైకి తీసుకరావడానికి తోడ్పడిన ప్రతి కళా పిపాసికీ ధన్యవాదాలు. అర్పించక తప్పదు.

ప్రస్తుతం నేను హీరోయిన్‌లా నటిస్తూన్నాను అంటే తెరమీద చాల జాలిగల్ల దానిగా. పతివ్రతగా, ఉత్తమయిల్లాలుగా, యింతెందుకు సకల సద్గుణోపేతగా-నటిస్తూన్నాను.

కాని ఒక పర్యాయం. నాభూత కాలపు అగాధాల్లోకి తొంగిచూస్తే నాకే ఆశ్చర్యం వేస్తుంది ఏందుకంటే ప్రేక్షకులు భావిస్తున్నట్లు నేమ సద్గుణోపేతను గాను. మాన-మర్యాదలు నశిస్తాయని తెలిసినప్పటికీ, కళాభి- మానం చేత కళా ప్రపంచంలో స్థిరస్థాయిగా నిలబడి పోవాలనే ఆ కాంక్షచేత చిత్ర-కళా-జగత్తును ఎన్ని అడ్డంకు లొచ్చినా అట్టి పట్టుకొనే వచ్చాను.

మొదట్లో ఏక్స్ట్రా గూప్‌ను పోగుచేసే ఒక ఆసిస్టెంటును మంచిచేసుకోవాల్సి వచ్చింది. లేకపోతే బాల్యంలోనే తల్లి దండ్రులు గతించి పోయిన, నాలాంటి పేద ఏశాకికి స్టూడియో-లోనే అడుగెట్టడానికి వీలు పడేది కాదు అంటే ఆవకిస్థితి-లో ఆ ఆసిస్టెంటు యొక్క కామవాంఛకు గురికాక తప్పలేదు యవ్వనంలో అప్పుడప్పుడే ఆడుగెట్టిన నాకు, అదే మొదటి ప్రేమకలాపం.

కొన్నాళ్ళతో అలా ఎక్స్ట్రాగా నటిస్తూ నృత్యం—గూడా నేర్చుకొన్నాను, అప్పటికి నాలో పూర్ణయవ్వనావస్థ పొట మరించింది. నా అంగసౌష్టవం, ముఖంలోని భవభావాలు "ఫిలిం-ఫోటోగ్రఫీ" కి చాల సూటబుల్"గా ఉండేవి, ఏమైతే నేమి! మరికొద్ది రోజులకే ఓక సుప్రసిద్ధ నాట్య-తారగా గోడలమీద ప్రసిద్ధి కెక్కాను.

అయితే అబ్బబ్బ! ఈ సినిమా తెరవెనుక-జీవితం మామూలు ప్రజలు అనుకొనేంత ఉత్కృష్టంగా ఉండదు. అనేక కష్ట నష్టాలకు గురికావలసి వస్తుంది.

ఏదో మిషనే నా వక్షోజాలని కాకని మేకప్—మ్యాన్ లేదు! "నీరూపు నగ్నమంగా పడేలా చేయను" అని భయపెట్టి నమ్మి అనుభవించిన యిద్దరు ముగ్గురు కెమెరా- మెన్‌లూ ఉన్నారు:

ఇంకా బాగా ప్రసిద్ధికి రావాలంటే తప్పని సరిగా నిర్మాత దృష్టిని ఆకర్షించక తప్పదు. ఈ సలహాను-అనుభవం గల్గిన కొంత మంది నాస్నేహితురాండ్రే యిచ్చారు. కనుక నా అంతట నేనే కొంతమంది నిర్మాతల కామతృష్ణను దీర్చాను-ధనాపేక్ష లేకుండానే!

కళామాతకు సేవచేస్తూన్న నాకు యవ్వనంలో మిడిసిపడ్తూన్న నాకు పైన చెప్పబడి నటువంటి ఘట్టాలు తప్పవాలుగా కన్పట్టలేదు. ఇకముందు గూడా, అలాంటి కష్టాల్ని, తిప్పల్ని పూలమాలలుగా అలంకరించుకొని జీవిత పథంలో సాగిపోయాను.

ఎందువల్లంటే-మాన - మర్యాదలు మంటగల్పుకొనే పరిస్థితి నాకేర్పడిందని నాపై జాలి చూపేవాడు ఒక్కడూ లేకపొయ్యాడు. సినిమా రంగంలో నాకూ ఒక భావమేర్పడింది. ఏదో విధంగా చిత్రపరిశ్రమంలో ప్రథమంలో ఉండే కష్టనష్టాలన్నీ భరించాను గదా! ఇంకొంచెం ఓపిక పట్టి ధనాన్ని చేకూర్చుకున్నట్లయితే యీ యిక్కట్లన్నీ తొలగించుకొని మర్యాదగా బ్రతకొచ్చు" అని నర్తకిగా ప్రసిద్ధి గాంచిన కొన్నాళ్లకు ఒక "మ్యుజిషియన్" నాతో ప్రేమకలాపాలు సాగించడం మొదలు పెట్టాడు అతనూ అందగాడే, కాస్తో కూస్తో డబ్బు గడిస్తూనే ఉన్నాడు. చివరికో పుణ్యదినాన మేమిద్దరం "సివిల్" మేరేజ్ చేసుకొన్నాము.

2

మరి రెండు మూడు సంవత్సరాలు గడవగానే "హీరోయిన్" అవకాశము దొరికింది.

ఇక రెండు చేతులా సంపాదించ సాగాను. కొద్దిరోజులలోనే ఒక మేడ గూడ కొన్నాను.

ఇప్పుడు నాచుట్టూ, నాకటాక్షప్రాప్తికై తిరిగే నిర్మాతలకు తరుగు లేదు.

ఇంత డబ్బు సంపాదించడం మొదలెట్టిన తర్వాత గాని నన్ను మా ఫిలిం-కళాకారుల సంఘంలో గౌరవంగా చూడ్డం లేదు. నేమా యిదివరకులా స్వేచ్ఛా ప్రవృత్తిని విడనాడి, గంభీరంగా గుట్టుగా నాభర్తతో సంసార నౌకను నడుపుతున్నాను.

నా భర్త అదో తరహా మనిషి. నేనప్పుడప్పుడు నాజీవితంలోని తప్పులను వారిముందు ఏకరువు పెడ్దామనుకొని వాటిని కొంచెం బహిర్గతం చెయ్యగానే అవన్నీ యిప్పుడెందుకు లెద్దూ. తప్పు చెయ్యని వాళ్లంటూ ఎవళ్లూ ఉండరు" అని ఖండిస్తూంటాడు.

3

మరి కొన్నాళ్లల్లో యింకో ప్రసిద్ధి "హీరో" తో పరిచయ మేర్పడింది. ఆ పరిచయం స్నేహంగా మారింది. ఆస్నేహం క్రమ క్రమేణా ప్రేమలోకి దిగింది.

ఆహీరో వివాహితుడే. అతనికో పుత్రుడు కూడా, నేనూ యిప్పటికి యిద్దరి బిడ్డల తల్లినై కూర్చొన్నాను, అతనిపేరుశివం.

శివం గొప్ప పిలిం-అభినేతే గాకుండా అనేక యితర విషయాల్లో గూడా ప్రజాభిమానాల్ని చూరగొన్నాడు, తెలుగువాడు లోని ఓప్రాంతంలో కరువు కాటకాలు విజృంభించి నప్పుడు నాటక ప్రదర్శనల ద్వారా డబ్బు గడించి కరువు బాధితులకు సాయపడ్డాడు. అనేక సంస్థలకు దానాలివ్వడం చేత చిత్ర పరిశ్రమల్లో అవర

ఈవారం గ్రహబలం

22-4-1962 మొదలు 28-4-1962 వరకు

గ్రహస్థితి

మేషంలో రవి, బుధులు, మేష వృషభాలలో శుక్రుడు, కర్కాటకంలో రాహువు మకరంలో శని, కేతువులు, కుంభంలో గురువు మీనంలో కుజుడు వృశ్చిక, ధనుర్మకరాలలో చంద్రుడు.

మేషం

(అశ్విని, భరణి కృత్తిక)

మీప్రయత్నాలు కలిసివస్తాయి. ప్రారంభంలో కొద్దిగా కాకులు,మాంద్యం కనిపించినా చివరకు అన్ని విధాలా ఫలప్రదంగా నెరవేరతాయి. మీరు ఆర్థిక విషయంలో అధైర్య పడవలసిన పనిలేదు. మీ అవసరాలకుడబ్బు చేతి కందుతుంది. కుటుంబంలో ఉత్సాహం తోడ్పాటు, శుభకార్య నిర్ణయాలు జరుగుతాయి. విందులలో పాల్గొంటారు. పెద్దల దర్శనం చేస్తారు. పాత నలభాలు మీపురోభివృద్ధికి తోడ్పడుతాయి. మీమాట మంచితనంతో అందరి తోకలిసి కట్టుగా ఉంటారు లలితకళలు నాటకాలంకారాలలో ఉత్సాహం పెరుగుతుంది. నూతన సహవాసాలు చేస్తారు. భాగస్తులతో వ్యాపారాభివృద్ధిని గురించిన ఆలోచనలు చేస్తారు. ముఖ్యంగా నూలు, గుడ్డలు, ఫ్యాన్సీ సామానుల వ్యాపారం లభిస్తుంది. ఉద్యోగంలో నూతన ప్రయత్నాలు చేసి సత్ఫలితాలు పొందుతారు ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొండి వాతాంతమందు కాంట్రాక్టుపనులు అనుకూలించును సంతాన విద్యా విషయాలను గురించి ఆశాంతి పడతారు.

వృషభం

(కృత్తిక2,3 4 రోహిణి,మృగశిర 1 2)

పరిస్థితులు మెరుగుగా కనబడతాయి సుబ్బుపొరలు పోయి స్వచ్ఛమైనవాతావరణం కనపడుతుంది.మీకు వ్యతిరేకంగా ఉన్నవారి మనసుమారి మిత్రులవుతారు మీ ప్రయత్నాలు లేకుండా అధికారులు సహాయం చేయాలనే బుద్ధి కల్గుతుంది. రాజకీయాలలోకి కొందరు మిత్రులులాగుతారు. ఆదాయకిలోవిశేషం కనపడదు బంధుమిత్రుల నిమిత్తం ఖర్చులు పెరుగుతాయి స్వల్ప ఋణాలు చేయవలసి ఉంటుంది, కుటుంబ విషయాలలో ఇతరులు జోక్యం కలుగచేసుకోవడంవల్ల మనస్తాపాలు ప్రారంభమౌతాయి.ఎవరో ఒకరి ఆరోగ్యం అతృప్తిగా ఉంటుంది. సంతానం విద్యాభివృద్ధుల ఫలితాలు సందేహం కల్గించుమ. ముఖ్యమైన వ్రాతకోతలు అగ్రిమెంట్లు వారప్రారంభంలో పూర్తి కాయంది. కాంట్రాక్టువనులు మామూలుగా సాగిపోతాయి. యంత్రములకు సంబంధించినవారికి ఇంజనీర్లకు కాలం బాగుంది. పెద్దల సాంగత్యం చేస్తారు. ఉద్యోగంలో మీ సహచరులతో జాగ్రత్తగా ఉండండి. ఇతరులు చేసిన పొరపాట్లు మీ మీదకు తోసి అందరూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తారు. కమీషన్ వ్యాపారంలో లాభాలు పొందుతున్నారు. వారాంతమందు నిద్రాభాగ్యాలు రావచ్చు.

మిథునం

(మృగశిర 3 4. ఆరుద్ర, పునర్వసు 1 2. 3)

రోజులు బాగున్నాయి. ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. కాని ఒక్కటి మాత్రం మరచిపోకండి. ఆశకు మిత మనేది ఉండాలి. ఎంత వచ్చినా ఇంకా రావాలనే ఉంటుంది. అయితే పూర్వ జన్మలో ఎంత పెట్టి పుట్టే మో అంతే వస్తుంది. తొందరపడి పరిగెత్తితే ఉన్నదానికి మోసం రావటమే కాని ఫలితముండదు మీ మెప్పు పొందడానికి కొందరు మిమ్మల్ని ఉబ్బించి వారి స్వలాభాలు చక్కచేసుకోడానికి ప్రయత్నాలు చేస్తారు. అటువంటి వారితో జాగ్రత్త ఉండడం చాలా అవసరం. మీరు పనిచేసే ఆఫీసులలో మీరు ఊహించని మార్పులు వచ్చును. అధికారులకు ట్రాన్సుఫరు రాగల సూచనలున్నవి ఆ సందులో మీకు కూడా కొంత మేలు జరుగు అవకాశాలు కన్పించును. వ్యాపారంలో పెట్టుబడులకు పెద్ద మొత్తాలు అవసర ముంటుంది. అందును గురించి ఇతరుల సహాయం పొందుతారు. దేవతా దర్శన భాగ్యం లభిస్తుంది. పిల్లల వల్ల సంతోష వార్తలువింటారు. ప్రయాణావసరాలు కల్గును. కాంట్రాక్టు పనులలో ఇతర తొందరల వల్ల ఎక్కువ శ్రద్ధ వహించ లేరు. సంఘ కార్యాలలో పాల్గొంటారు. విందులు, వినోదాలలో పాల్గొంటారు.

కర్కాటకం

(పునర్వసు, 4. పుష్యమి, ఆశ్లేష)

కాలమాన పరిస్థితులు గమనిస్తూ కృషిచెయండి పనులు నెరవేరుతాయి. బంధుమిత్రుల ప్రోత్సాహ ముంటుంది స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలలో అటంకాలు తొలగి లాభదాయక సూచనలను కల్పించును స్వల్ప విషయాలలో కుటుంబ పెద్దలతో అభిప్రాయ భేదాలు వచ్చే అవకాశాలున్నవి. పారమార్థిక చింతన పెరుగుతుంది. విద్యావ్యాపారాలలో అనుకూలవార్తలు వింటారు. ప్రయాణాలుచేయకుండా పనులు జరుగుతాయి. దూరబంధువులనుండి జవాబులు వచ్చును. నగలు నాణ్యాలు కొంటారు. వాహనసుఖం పొందుతారు. స్త్రీలవల్ల లాభపడతారు. సకుటుంబ ఆనందం పొందుతారు, ఆర్థిక ప్రయత్నాలు కలసి వస్తాయి మాతన పరిచయాలు చెస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. కోర్టుకచ్చేరి వ్యవహారాలు అనుకూలించును కంట్రాక్టుపనులు ఉత్సాహంతో జరుపుతారు. నౌకర్లను పెంచుతారు. వ్యవసాయపు పనులకు పెట్టుబడులు పెంచుతారు. తీరిక ఉండదు. స్థిరాస్తి వ్యాపారాలు అభివృద్ధిగా ఉండును. ఉద్యోగులలో సంతోషం ఉండును. ఉద్యోగంలో అతృప్తిగా ఉంటారు.

సింహం

(మఘ. పుబ్బ. ఉత్తర 1)

మీకు గౌరవ మర్యాదలు పెరిగే కాలం, మీరు ఏ విషయంలోను తొందరపడకుండా ఎదుటివారు చెప్పింది విని మీకు న్యాయమని తోచినది చేయండి. కొందరు మిమ్ములను అనవసరపు వ్యవహారాలలో ఇరికించాలని ప్రయత్నం చేస్తారు. మీకు విసుగుదల కల్గి బంధువులకు నిష్ఠూరంగా మాట్లాడుతారు. మీ నిజాయితీ తెలుసుకొని చివరకు మిమ్ములను గౌరవిస్తారు, దూర ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. పెద్దల సాంగత్యం లభిస్తుంది. ధనవృద్ధికి అవకాశాలు లభించును. దేవతాదర్శనం చేస్తారు. పై అధికారులలో ట్రాన్సుఫర్లు, మార్పులు వచ్చు ఉద్యోగంలో ఉత్సాహం కల్గే సంఘటనలు కల్గును. శుభకార్యాలు నిర్ణయిస్తారు. నగలు, విలువగలవస్తువులు కొంటారు. అధికారులవంటి పెద్దలను గౌరవించడానికి డబ్బులు ఖర్చుచేస్తారు విద్యాభివృద్ధికి అవకాశాలున్నవి. శుభసంతోషవార్తలు వింటారు. గవర్నమెంటుకు సంబంధించిన లెక్కల పనులు పూర్తిఅవుతాయి. కాంట్రాక్టు పనులకు పోటీలు వస్తాయి. వ్యాపారంలో ధైర్యంతో నిలబడగల్గుతారు.

కన్య

(ఉత్తర 2, 3. 4, హస్త. 1 2)

మీకృషికి ఆలోచనలకు లోపం లేదు. బంధు మిత్రుల కంటె ఆధిక్యంగా ఉండాలని శ్రమపడతారు, మీకు ప్రతిఅడుగుకు ఆటంకాలు ఎదురౌతూ ఉంటాయి. ఆకస్మికపనులు చేసే వారెగాని మీకుసహాయం చేసేవారుండరు. ఆరోగ్యాలు తృప్తిగా ఉండవు. అదాయానికి ఇబ్బందిగా ఉండదు. ఖర్చులు పెరుగుతాయి, మీరు అనుకోకుండా బంధువృద్ధి కలుగుతుంది. పెద్దలనుండి విలువు వస్తుంది. ప్రయాణాలు చేస్తారు ఆహార విహారాలలో అతిగా పోవడం వల్ల గర్భకోశ సలత కల్గుతుంది. బయట వ్యవహారాలలో ఉన్న అశాంతి కుటుంబ సుఖంవల్ల మరచిపోతారు. మిత్రుల సంతోష కార్యాలలో కృషి చేస్తారు. కాంట్రాక్టుపనులకు పోటీ లుంటాయి, వది మందితో వ్యవహరించడంవల్ల మనుష్య తత్వాలు అర్థమవుతాయి. యంత్రములు, వాహనములకు డబ్బు ఖర్చుఅవుతుంది. ఇతరులకు హామీలు వగైరాలు ఉండే సమయంకాదు. వృత్తివ్యాపారాలలో మీ శ్రమకు తగినఫలితం కనపడదు. ఉద్యోగాలలో మాట వస్తుందనే అనుమానాలు కల్గును, వారమొత్తంమీద 22, 23, తేదీలు కొంతమేలుగాను, ఉత్సాహంగాను ఉండును

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ,1 2 3)

మీకు సాహసం ఏక్కువ. అందువల్ల కొన్ని నందర్భాలలో. వాని వృద్ధులు ఆలోచించకుండా శక్తికిమించిన పనులు తలపెడతారు. ఫలితం తో సంబంధం లేకుండా మీ దర్శాన్ని మీరు నిర్వహించుకుంటారు. వచ్చే అడ్డంకులను లెక్కచేయరు. శరీర శ్రమ ఎంతైనా ఓర్చుకుంటారు. దైవబలంకంటే ఆత్మబలం పెద్దది అనే విశ్వాసంగల మనుష్యులలో మీరొకరు. జ్యోతిషమంటే ఒకప్పుడున్న నమ్మకం ఇంకొకప్పుడుండదు. అవసరమైనప్పుడు ముందువెనుకలు చూడకుండ డబ్బు ఖర్చుచేస్తారు, వివాదాలలో పట్టుదలలు వహిస్తారు.ఒక మిత్రుని సహాయం కొరకు మీ వలుకుబడిని వినియోగిస్తారు దూరబంధువులలో ఒకరికి అనారోగ్యం చేస్తుంది. కాంట్రాక్టుపనులు శ్రద్ధగా వహిస్తారు. భూములు గృహములు లభిస్తుంది. పిల్లలవల్ల సంతోష వార్తలువింటారు. ప్రయాణావసరాలు కల్గును. కాంట్రాక్టు పనులలో ఇతర తొందరల వల్ల ఎక్కువ శ్రద్ధ వహించ లేరు. సంఘ కార్యాలలో పాల్గొంటారు. విందులు, వినోదాలలో పాల్గొంటారు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొన్ని కారణాలవల్ల మీరుపనులయందు అధైర్యపడతారు. మీమీద ఆనవసరపు పుకార్లు లేదిస్తారు. మీకు సంబంధములేని విషయాలు వచ్చి పడతాయి. ఎన్నిచికాకులు కల్గించినా ఒకమిత్రుడు మీకు అండగాఉండి అంగరక్షకుడిలా ఉత్సాహాన్ని కలిగించే ప్రయత్నం చేస్తాడు. ఖర్చులు తగ్గించలేరు. ఆదాయం కనిపించదు. సమయానికి సహాయంకూడా లభించదు. అందువల్ల చికాకులు. బాధలు కలుగుతాయి ముందుముందు లాభించే పనులు చేతిలో ఉంటాయి. చేతిలో వెన్న పెట్టుకుని చేతికి చెతికినట్టుగా ఉంటుంది. స్థిరాస్తి లావాదేవీలు అగ్రిమెంట్లు మీరుఊహించిన ప్రకారం సాగవు ఎంతశ్రమపడినా సుఖం కనపడదు. దాయాదులతోను. భాగస్తులతోను సంప్రదింపులు జరుపుతారు. దూరదేశంనుంచి సంతోష వార్తలు వచ్చును. ఆరోగ్యాలుతృప్తిగా ఉండవు. కోర్టువివాదాలకు కాలం వ్యతిరేకంగా ఉంది, వృత్తి వ్యాపారాలు శ్రమకు తగిన ఫలితాలు పొందలేరు. ఉద్యోగంలో అతృప్తిగా ఉంటారు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ.)

మీరు ఏ పనులు చేసినా గౌరవానికి ప్రాధాన్యత నిస్తారు. ఇతరులతో వ్యవహరించే టప్పుడు జాగ్రత్తగా ఉండండి మీరు ఏ విధంగానైనా ఉద్రేకం కల్గించి బయట లాగాలనే అసూయా పరులు కొందరుంటారు. మాటలలో మెత్తదనం చూపించకండి. ఎదుటి వారికి కోపం వచ్చినా న్యాయాన్ని నిష్కర్షగా మాట్లాడండి. ఇతరులకు హామీలుండడం ఉపకారాలు చేయడం పద్ధతి మానుకొండి ఖర్చులు పెరిగి పోతాయి. రావలసిన వడ్డులు నెతికందుతాయి. రైవకార్యాలలో పాల్గొంటారు. భ్రాతృవర్గపు బంధువులనుండి వార్తలు వచ్చును ప్రయాణాలు చేయడం మంచిదికాదు ఆ జాగ్రత్త వల్లగాని వస్తు నష్టం కలుగవచ్చును కొద్దిగా ఆరోగ్య భంగం కలుగు సూచనలున్నవి ఆహార విహారాలపట్ల జాగ్రత్త అవసరం కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు మీరనుకున్న ప్రకారం జరుగవు. పోటీలు కూడా ఉంటాయి వృత్తివ్యాపారాలు మెళకువగా నడిపిస్తారు. ఉద్యోగం మర్యాదగా గడుపుకుంటారు. 24 25.26 తేదులు గుడ్డిలో మెల్లగా ఉండును.

మకరం

(ఉత్తరాషాఢ 2 3 4. శ్రవణం, ధనిష్ఠ 1, 2)

మీకు ప్రతిబంధకాలు వచ్చే కొద్ది ధైర్యం పెరుగుతుంది. పనులు నిర్విఘ్నంగా నెరవేర్చుకుంటారు. కొన్ని విషయాలలో పోటీదారులు ఉన్నవారిని జయించ కల్గుతారు. ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. స్త్రీల ప్రోత్సాహముంటుంది. ఆర్థిక వృద్ధిని గురించి చెసే కృషి కలసివస్తుంది. బంధువరం కార్యాలలో తలదూర్చి వారికి ఉపకారం చేస్తారు పిల్లల శుభసంతోష కార్య ప్రయత్నాలు అనుకూలించును విద్యావ్యాసంగాలలో సంతోషవార్తలు వింటారు. దూర బంధుమిత్రులనుండి విలువు వస్తుంది. వ్యవసాయపు పనులకు పెట్టుబడులు పెంచుతారు. కవుళ్లు, కరపాలు పూర్తి అవుతాయి. మీకింద పని చేసేవారు మీకు సహాయంగాఉండి మీరు శ్రమపడకుండా పనులు జరుపుతారు. మీకు పదిమందితో సంబంధ ముండడం వల్ల ప్రపంచక మంచిచెడ్డలు అనుభవానికి వచ్చును. కాంట్రాక్టుపనులు శ్రద్ధతో నిర్వహిస్తారు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ముందుకు నడుస్తాయి. ఉద్యోగంలో సహచరుల మీద అనుమానాలు కల్గును

కుంభం

(ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

మీరు అభివృద్ధికి పోగల అవకాశాలు కన్పించును, మీబుద్ధి బలానికి తగినట్లు కాలంకూడా కలిసి వస్తోంది. పనులలో ఆటంకాలు తొలగి ముందుకు పోకల్గుతారు. పరిచయస్తుల సంఖ్య పెరుగుతుంది. పెట్టుబడులకు గొప్ప వారి సహాయ ముంటుంది. డబ్బు చిక్కుబడుడవు. అధికారులను సంతోష పరుస్తారు. ప్రయాణాలు చేస్తారు. కాంట్రాక్టు పనులు చురుకుగా సాగుతాయి. బంధువులకు శుభ కార్యనిర్ణయాలకు సహాయం చేస్తారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉత్సాహం కల్గుతుంది విలువగల వస్తువాహనాలు కొంటారు. వ్యవసాయపనులయందు శ్రద్ధ పెరుగుతుంది, వళువృద్ధికి కాలం అనుకూలంగా ఉంది. జూబులువల్ల కొన్నిపనులు జరుగుతాయి. పిల్లలవల్ల ఆనందంకల్గుతుంది. కమీషన్ బేరాలు లాభించును. స్పెక్యులేషన్ పనులు తృప్తికల్గించుమ. సంఘములో మర్యాద మన్ననలు పెరుగుతాయి. వృత్తివ్యాపారాలు అభివృద్ధి ప్రయత్నాలు కలసి వస్తాయి. ఉద్యోగంలో సంతోషం కల్గుతుంది.

మీనం

(పూర్వాభాద్ర4 ఉత్తరాభాద్ర1. రేవతి)

మీ కృషి ప్రస్తుతంలో ఫలించకపోయినా. దాని ఫలితాన్ని ముందు ముందు పొందుతారు. తీరిక ఉండదు. ప్రస్తుతంలో ఫలితము కనబడదు. అదాయానికి మించిన ఖర్చులు చేస్తారు, కొందరిని నిష్ఠూరంగా మాట్లాడినిరోధాలు తెచ్చుకుంటారు. ప్రయాణాలు చేయకండి. యంత్రములు. వాహనములవల్ల గాయాలు తగిలే అవకాశాలున్నవి. పిల్లల విద్యాభివృద్ధులు ఆనందాన్ని కల్గించును. విద్యా నిమయములలో సంతోషవార్తలు వింటారు. అగ్రిమెంట్లకు అటంకాలు కన్పించును. స్థిరాస్తికి సంబంధించిన పనులు ఆలస్యమగును

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు ....
ప్రశ్న ....
పుట్టినస్థలము పేరు.... ....
సమయము ....
పుట్టిన తేది ....
నివాసము ....



భీష్మలో ఒక దృశ్యం

మిత్రధర్మం

(శివ పేజీ తరువాయి)

గారింట్లో బట్టలు పోయాయి. పోలీసులు వచ్చి అన్నిసంగతులు చేసారు మేజిస్ట్రేట్ కూడా చూశాడు కాని జమీందార్ ఇంట్లో చిన్న దొంగతనం జరిగిందంటే బాలా తలవంపు అనిపించేంది. పైకి తనలో ఎవరినీ అనుమానించటానికి వీలులేదు పోయింది. జమీందారు సుబ్బారావు పిలిచి పేరేవుండమని చెప్పారు. అందుకు జీతంకూడా 20 రూపాయలు చేశారు సుబ్బారావు తన గదిలోకి వెళ్ళి కొన్ని కారణాలవల్ల ఇక ముందు చదువు చెప్పటం కుదరదని అందుచేత ఉద్యోగం ఒదులుకుంటున్నానని జమీందారుగారి చీటి రాసి పంపాడు

ఆ సాయంకాలం వేణు స్కూలు నుంచి రాగానే మాస్టారు గదిలోకి వెళ్ళిపోతాడు. అక్కడేమి లేదు. పాత పెట్టె కూడ కనపడలేదు. బట్టలు అరవేసుకునే తీగ అక్కడే వుంది. కాని దానిమీద మాస్టారి బట్టలులేవు. వేణు వరుగెత్తుకెళ్లి తండ్రి నడిగాడు.

"మాస్టారు ఎక్కడికెళ్లారు, నాన్నా?

"ఉద్యోగం వదిలి వెళ్లిపోయాడు" అన్నాడు కొడుకుని ఒళ్లోకి తీసుకుంటూ.

వేణు ఏడుపు మొదలెట్టాడు. జమీందారు రంగబాబుకు ఏమీ చెయ్యాటానికి తోచలేదు

రెండో రోజు ఉదయం అరుగుమీద కూర్చుని సూర్యుణ్ని లోపలికి చూస్తున్నాడు. ఇంతలోనే నౌకరుతో సహా వేణు ఎదురుగా నిలబడ్డాడు. వస్తూనే వేణు సుబ్బారావుని కావలించుకుని ఏడుపు మొదలెట్టాడు. కాని సుబ్బారావుకి కూడా దుఃఖం ఆగలేదు. కొద్ది క్షణాం వరకూ ఎవరూ ఏమీ మాట్లాడలేక పోయారు.

"మాస్టారు మాయింటి కెడజాముర రండి" అన్నాడు వేణు.

వేణు ముసలి నౌకరు వెంటపడ్డాడు ఎల్లాగైనా మాస్టారుని చూపించమని సామాను తెచ్చిన కూలివల్ల అడ్రసు తెలుసుకుని ముసలి నౌకరు వేణుని మాస్టారు దగ్గరకు తీసుకుని వచ్చాడు స్కూలుకు తీసుకుపోతూ.

సుబ్బారావు వేణుతోకూడా వాళ్ల ఇంటికి వెళ్లలేదు, అందుకు కారణం కూడా చెప్పలేకపోయాడు.

ఏదో విధంగా సుబ్బారావు బి. ఎ. ప్యాసయ్యాడు. ఎక్కడా నౌకరీ దొరికే అవకాశాలు ఏమీ కనపడటంలేదు. ఉద్యోగంలేకుండా పట్టణంలో వుండటం కూడా కష్టమే. తలికి కొద్దోగొప్పో ప్రతినెల పంపాలి తల్లికష్టాల్ని ఎన్నాళ్లు భరించగలదు. చాలా ఆలోచించి నౌకరీ వెతుకులాటకు బయలు దేరాడు. ఉద్యోగం దొరకటం కష్టమే కాని దొరక్కపోవటం వల్ల-- అంతకంటె కష్టపడాలి. అందుచేత అంత తొలి ఒక సందులో చిన్న ఇల్లుతీసుకుని తల్లిని తీసుకొచ్చాడు. తల్లి వచ్చినప్పటి నుంచి వెళ్ళి ప్రస్తావన చేస్తూవుండేది. అందుకు సుబ్బారావు సమ్మతించేవాడు కాడు. అంతేకాకుండా తను చెస్తూవుండే వేణుని ఇంటికి తీసుకురమ్మనేది. పెద్ద ఇల్లు తీసుకున్నాక వేణుని పిలుస్తానని చెప్పేవాడు

సుబ్బారావు జీతం 100 రూపాయలు అయింది. దానితో ఇల్లుకూడా మార్చుకున్నాడు. సందులో చిన్నఇల్లు ఖాళీ చేసి బజారులో పెద్దఇల్లు తీసుకున్నాడు.

అయినా ఒకమిందారు రంగబాబు ఇంటికి వెళ్ళటానికి కాని, లేక వేణుని తీసుకురావటానికి కాని ఏవిధమైన ప్రయత్నం చెయ్యటంలేదు

ఒకనాడు వేణు తల్లి కమల చనిపోయిందని తెలిసింది. వెంటనే జమీందారు ఇంటికి వెళ్లాడు.అప్పటికి వేణు వయస్సు 18. చిన్నవాటి మిత్రులు మళ్ళీ ఒకసారి కలుసుకున్నారు. మళ్ళీ ఎప్పటిలాగే రాకపోకలు జరుగుతున్నాయి. కాని ప్రస్తుత వేణు పరిస్థితులు తెలుసుకోటానికి సుబ్బారావుకి అట్టే కాలం పట్టలేదు. ఇప్పుడు వేణుకి మిత్రులు చాలా మందిఉన్నారు.మాటలు-చేతలు, సభ్యత అన్నిటిలోనూ మార్పు వచ్చింది. ఎప్పుడూ రేడియో దగ్గర కూర్చొని పాటలు వినటం స్నేహితులతో టి త్రాగటం సాయంకాలం మీ ఆర్టు సినిమాలు. మునుపటివేణు కాదని గ్రహించాడు సుబ్బారావు. ఇంటరు అయ్యాక బి. ఎ. కూడా చదవాలని అనుకుంటున్నాడు వేణు కాని వెళ్ళి బేరాల్లోపెట్టి కట్నం లాగాలని చూస్తున్నాడు తండ్రి. చనిపోయేముందు ఎమ్. ఎ. వరకూ చెప్పిస్తానని భర్తదగ్గరమాట తీసుకుంటే గాని ప్రాణం వదలలేకపోయింది కమల.

ఏమైనా ప్రస్తుతం వేణుకి తను అవసరమైన వస్తువని గ్రహించాడు సుబ్బారావు. అతన్ని వేణు ఏడుస్తూ కావలించుకున్న దృశ్యం కళ్ళకుకట్టినట్లు అయింది. కాని ఇప్పుడు ఆవేశం కాదు. ఆ ఇల్లూకాదు. తనని ఇప్పుడు ఎవరు పిలుస్తారు. "మాస్టారూ" అని

వేణుని అప్పుడప్పుడు తనింటికి భోజనానికి రమ్మని పిలుద్దామనుకున్నాడు కాని సాహసించలేక పోయాడు. ఆఖరుకు ఒకసారి ఇంటికిరమ్మని పిలుద్దామనుకున్నాడు. దానివల్ల ఏమీ ప్రయోజనంలేదని మానేసాడు. ఇంటివద్ద తల్లి మాత్రం రోజు బాధపడేంది. వేణుని తీసుకుని రమ్మని నౌకరికి ఒకవాడు నవ విద్యార్థిని ఆహ్వానించటానికి వెళ్లాడు.

"నేను మీనాన్నగారిని అడిగిరానా" అన్నాడు వేణుతో "అయనాక్కూడా ఏమి అక్కర్లేదు మాస్టారు నేను ఇంకా చిన్న పిల్లాడ్నిగా కాదుగా" అన్నాడు వేణు. మాస్టారింటికి భోజనానికివచ్చాడు వేణు. సుబ్బారావు తల్లి ప్రేమతో ఆహ్వానించింది. స్వయంగా దగ్గర కూర్చుని అన్నంతినిపించింది. భోజనం అయింది.

"ఇంక వెళతాను మాస్టారు. ఇంటి దగ్గర ఇద్దరు స్నేహితులు నాకోసం ఎదురూ చూస్తూ ఉంటారు అంటూ జేబుగడియారం తీసి టైముచూచుకుని వెంటనే బయలుదేరాడు

అప్పుడప్పుడు వేణుని తీసుకురమ్మని చెప్పింది సుబ్బారావు తల్లి, కాని సుబ్బారావు ఏమీ సమాధానం చెప్పలేదు,

ఒక రోజు సాయంకాలం, కనుచీకటి పడుతుండగా సుబ్బారావు ఆఫీసు నుంచి ఇంటికి వచ్చాడు. క్రింద్రిహాల్లో చీకట్లో కూర్చున్నారని గ్రహించాడు. ఎవరో కూర్చున్నట్లు సుబ్బారావుకు తెలియంపోతే తిన్నగా పైకి వెళ్ళిండేవాడే. కాని గుమ్మంలో అడుగు పెట్టగానే సెంటుజానన కొట్టింది.

"ఎవరా కూర్చుంది. అన్నాడు సుబ్బారావు

"నేనే! మాస్టారు" అన్నాడు వేణు.

"అరె! ఏమిచేపని? ఇక్కడకూర్చున్నావేం? ఎప్పుడొచ్చావు?"

"చాలాసేపయింది మాస్టారు. కాని మీరు ఆలస్యంగా వస్తారని తెలియదు."

హఠాత్తుగా ఈ సమయంగాని సమయంలో వేణురావటం ఒకవిధమైన సంతోషం కలిగించింది. పైకి వెళ్ళి దీపం వెలిగించి వేణుని ఒకగదిలో కూర్చోబెట్టాడు. అవి, ఇవి అడిగాక వేణుచదువుని గూర్చి కూడా ప్రశ్నించాడు కాని వేణు సమాధానంవల్ల ఇంక పైకి చదవటానికి ఇష్టంలేనట్టు తెలుసుకున్నాడు "అయితే నీప్రస్తావ్యం ఏమిటి" అన్నాడు సుబ్బారావు "ఏదైనాదూరదేశం వెళ్ళి అక్కడ చదవాలని వుంది" అన్నాడు వేణు. నాన్నగారికి చెప్పావా?

"చెప్పాను కాని బి. ఏ. కాందే ఎక్కడికి వెళ్ళటానికి వీల్లేదన్నారు. ఇక్కడ నాకు వుండాలని లేదు దిన్నిగురించే ఇవ్వాళ్ల ఇద్దరికి తిగారా అయింది కాని మాస్టారూ! అమ్మవుంటే ఇల్లా ఎప్పుడూ జరిగేది కాదండి!" అంటూంటే వేణు కళ్లు చెమ్మగిల్లాయి.

"పద నేనూ కూడా వచ్చి మాట్లాడుతాను ఏది బాగుంటే అదిచేద్దాం" అన్నాడు సుబ్బారావు"వద్దుమాస్టారూ! నేను అక్కడికి రాను"

కాని తండ్రితో చెప్పి లాడి వచ్చి తన ఇంట్లో వుండటం సుబ్బారావుకు ఏమీ బాగాలేదు కాని ఇంటికిచ్చిన వ్యక్తిని పొమ్మనటం మానవత్వానికే విరుద్ధం కోసం చల్లారాక వేణుని ఇంటికిపంపిద్దామని నిశ్చయించుకున్నాడు.

"భోజనంచేసి వచ్చావా వేణు?

"ఆకలిగాలేదండి. అందుకు భోజనం చెయ్యను"

సుబ్బారావు లోపలికి వెళ్లి తల్లితో చెప్పాడు వేణు కూడా వచ్చాడు భోజనం తయారు. చెయ్యమని వేణు వచ్చాడని తెలిసి సుబ్బారావుతల్లి చాలా సంతోషించింది. ఆఫీసు బట్టలు మార్చుకుని వచ్చాడు సుబ్బారావు

"వేణూ! నీబోటివాడు చెయ్యవలసిన పనికాదిది" అన్నాడు

"మీ ఇంట్లో వుండటం వీలులేకపోతే ఏ స్నేహితుని ఇంట్లోనైనా వుంటాను లెండి" అంటూ కోపంగా లేచాడు.

"అరె! ఎందుకంత గొందరగ! కొద్దిగా భోజనంచేసి పెడుదువుగాని లే!" వేణుకి కోపముచ్చింది. "ఒద్దు నేతినను" అంటూ చెయ్యి విదిలించుకుని మెట్లు దిగుతున్నాడు. ఇంతలో సుబ్బారావు తల్లి కాస్త కడుక్కోడానికి నీళ్లు తెచ్చింది.

"ఎక్కడికెడుతున్నావు కాబ్బూ?

"వెళ్ళమని చెప్పాడు వెళ్ళి పోతున్నాను" బుల్లగింది తల్లి భోజనం ముందు కూర్చోబెట్టింది. కోపంతో ఏమి తినలేరు ఇంతలోనే గుమ్మం ముందు బండి ఆగిన చప్పుడు అయింది ముందు వౌకలు వెనకాల జమీందారు దిగాడు బూట్లు చప్పుడు చేసుకుంటూ మెట్లెక్కి పైకివెళ్లారు. అండ్రిని చూడ్డం కోసమే వేణు తందింపకుండా నిలబడ్డాడు. సుబ్బారావు తల్లి లోపలికి వెళ్లింది కొడుకు దగ్గరగా వచ్చాడు. క్రోధంతో రగిలిపోయింది అయన హృదయం. సుబ్బారావుని చూస్తూ చెప్పాడు "ఇది వరకు నిమ్మ గురించి అందరూ చెప్పినమ్మలేదు. వేణుని. నీ చెప్పు చేతుల్లో పెట్టుకుని ఆడించామనుకుంటున్నావేమో! నీ ఆటలు జాదగరెంపాగవు తియని మాటలు చెప్పి నా కార్యాన్ని నీదగ్గర పెట్టుకుందామనుకుంటున్నావు కదా! నీ పేరు తరువాయి)

ఏ పగబూని అనేకవిధాలుగా దుష్ప్రచారం చేయించింది. నా మీద ఆఖరుకు నన్నుసస్పెండ్ చేయించాడు కూడా ప్రచారం చేయడంలో ఏమకంజవెయ్యలేదు. అప్పుడా విధంగా ప్రచారం గావించిన యీ పత్రికలే మళ్ళీ యివ్వడివిధంగా ప్రచారం చేస్తూన్నాయి! వీళ్ళు యితరుల తప్పులెన్ని ప్రకటించడంద్వారానే తమ జీవనోపాధిని పెంపొందించుకొంటున్నారు."

"ఆ! ఆలోచనకు నేనసేది ఏమంటే మనం మౌనంగా ఉండటమే శ్రేయస్కరం. బాళ్ళని గురివిందసెంజ లాంటి విమర్శలు మనం కొట్టు కెళ్ళామంటే ఆ వార్తాలతోటే బాళ్ళ పత్రికల పత్రులు ఎక్కువగా అమ్ముడుబోతాయి." మొత్తంమీద నేను శివాన్ని దాటాకు దిగకుండా ఆపాను.

శివం అందగాడు అతనిలోని అందం కంటే అతని చలకితనం నన్ను అధికంగా ఆకర్షించింది.

ఒ పర్యాయం. అంటే నేను మొదటిగా అతనిలో ప్రణయ ఘట్టంలో నటించె సందర్భంలో - సెట్టుమీదనే- అతని ఒళ్ళు ఒరిగిపోయి అతనిమోములోకి ప్రేమ-దృక్కులు విసరవలసిన అవసరం ఏర్పడింది.

ఇద్దరం యౌవనంలో ఉన్నవాళ్ళమే!

నేనొక ప్రసిద్ధ అభినేత ఒళ్ళో పడి ఉన్నందువల్ల హృదయస్పందన అధికం కాసాగింది. అతనికి తెలుసు-తనముందొక ప్రసిద్ధ నర్తకిప్రథమంగా నాయకురాలైందని. ఆలాంటి సందర్భాలల్లో మాలోమాకు ఆత్మాభిమానం పెల్లుబక్కడంసహజం

అతని వేడిహస్తాల్లో నల్గిపోతూన్న నేను చిలిపిగా ప్రేమదృక్కులు విసరడంతోనే ఉండలేకపోయాను. హఠాత్తుగా కొంచెం సైకిలేసి అతని మెడమీద కౌగలించుకొని తనివితీరా అతని అధరామృతాన్ని గ్రోలసాగాను-హాముందు కెమెరామ్యాన్, సౌండ్ రికార్డిస్ట్, దర్శకుడు ఉన్నారనేది గూడా విస్మరించి

--వెంటనే "కట్-కట్" అనిదర్శకుడు అరవడంతో మళ్ళీ యీ లోకంలో పడిపోయాం.

ఆ సందర్భంలో దర్శకుడిలా అన్నాడు-"అమ్మా లతాదేవీ! ఎంత రియాలిటీకి దగ్గరగాఉండాలనుకున్నా యింత ఘోరమటమ్మా! ఇదేనా మన దేశంలో ముద్దులు - పెట్టుగోడానికి సెన్సార్ వాళ్ళు అనుమతించడం లేదుగా!"

అతనలా చెప్తూంటే నాకు ఎక్కడ లేని సిగ్గు ఆవరించుకొని వచ్చేసింది, నిజంగా సెంట సిగ్గుపడిపి, ధైర్యంగా ప్రవర్తించాలా అనిపించింది. అప్పుడు నా మదిలో యీ విధంగా అనుకొన్నాను.-"ప్రతి నిర